ఓం

ఓం శ్రీ సుబ్రహ్మణ్యస్వామినేనమః

శ్రీ రామలింగేశ్వర స్తుతి

(దండకము)

★

ఆంధ్ర భాషా విశారద

శ్రీ బగ్గాం - సన్యాసప్పన్న కవి భాగవతార్

చే రచియింపఁబడి

రాజమహేంద్రవర నివాసి శ్రీ జామి నాయుఁడు ద్రవ్య సహాయమున ముద్రింపఁబడి ప్రకటింపఁబడినది.

ప్రథమ ప్రచురణము 1000 ప్రతులు

హక్కులు
రచయిత వి

విశారద గ్రంథమాల
పంచమ కుసుమము.

కృతజ్ఞత

శ్రీ జామి వంశ వార్ధికి
రాజగు నాయుండు శిష్యరత్నము. దీనిన్
భ్రాజితమతిఁ బ్రకటించెను
ఆజన్మాంతము సుఖంబు లాశివుఁడిడుఁడే!

— గ్రంథకర్త.

వికారి వైశాఖ కృష్ణ ఏకాదశీ భానువాసరము
(తే 31—5—1959)

మూల్యము ఐదు నయాపైసలు

ఓం

నమఃశివాయ

ఓం శ్రీ సుబ్రహ్మణ్యస్వామినేనమః

శ్రీ రామలింగేశ్వర స్తుతి.

శా. శ్రీ మార్తాండ శిఖీందునేత్ర! విలసత్
సిద్ధైక సద్గాత్ర! శ్రీ

రామా నాయక స్తోత్ర పాత్ర! ముని హృ
ద్రాజీవ సన్మిత్ర! దు

ష్కామక్రోధలతాల విత్ర! గుణమా
ర్గ ప్రౌఢ చారిత్ర! స

త్ప్రేమానంద విమోహసూత్ర! ప్రభు! వం
దే! రామలింగేశ్వరా!

మ. సరవిన్ చూపులనీపయిన్ జొనుపఁగా
శ్యామాకుచాలోకన

స్ఫురణన్ బోవును, తన్మృదూక్తులకునై
శ్రోత్రమ్ములాసించు; త

త్సురతక్రీడలఁగోరు చిత్త, మెటు కొ
ల్తున్ నిన్ను ? స్వాధీనమౌ
కరముల్ మాత్రమె మోడ్తునన్నరయు మిం
కన్, రామలింగేశ్వరా !

శా. అజ్ఞానాంధ తమంబునన్ బడితినం
చాచింత నాకేల ! స
త్ప్రజ్ఞా నార్కుఁడ వీవు చెంతఁగలుఁగన్
భావింప నజ్ఞాన, భా

స్వజ్ఞాన క్రియలందు మానిసులకున్
స్వాతంత్ర్య మేమున్నదే ?
విజ్ఞానోదయకర్త నందఱకు కా
వే ? రామలింగేశ్వరా !

దండకము

శ్రీ రామలింగేశ్వరా! భద్రకాళీవరా! శంకరా! ఈశ! శంభో యటంచున్ భవన్నామముల్ నోటవేడ్కన్ సదా పల్కుచున్ అంజలిన్ జేయుటేగాని యోదేవదేవా! భవత్తత్త్వమున్ సుంత యైనన్ గణింపంగ నేనెంత వాఁడన్; ధరన్ వేద వేదాంగముల్ సర్వవేదాంతముల్ నిర్ణయింపంగలేవన్నచో మందబుద్ధిన్, మహా చంచలాత్ముండ, దీనుండ నో గిరీశా! మహేశా! మహాపాపనాశా! భువిన్ సన్ను నేరీతిఁగావింతువో! కర్తవున్, భోక్తవున్, హర్తవున్ నీవు గా కన్యులెవ్వారురా ? శంకరా! పాపనాశంకరా! నిన్ను మెప్పింప నేనెంతరా ! అంతరాత్ముండవై నన్ను దుశ్చింతలన్ ముంతువో! శాంతిచేకూర్తువో! కంతునాశా! దిగేశా! ఉమేశా! భవత్ ప్రకృతిమాయా విశిష్టాత్మకంబైన యీ సర్వజీవాళికిన్ తెరన్ నీఁడ పోల్కిన్ ప్రవర్తించు కంటెన్ - రవంతైన స్వాతంత్ర్యమేదీ? త్వదీయాజ్ఞలేకున్న నేవేళనైనన్, తృణంబైనఁ గానీ - చలింపంగనౌనే? జగద్రూప! శంభో! భవానీ పతే! పంచరూపంబులన్; పంచతత్త్వంబులన్, పంచవర్ణంబులన్ పంచవక్త్రంబులన్ వెల్గుచున్, పంచభూతాధి నాథుండవై, ప్రపంచాతీతమై వెల్గు నోంకారరూపా! మహా మేరుచాపా! మనోజ్ఞస్వరూపా! బలే! తొల్లి యా

బోయకన్నప్ప- శ్రీ-కాళ-హస్తుల్ త్వదీయాంశము బొందిరెంతో త్వరన్ మూఢభక్తి గదా! - బాణ, భళ్లాణ ప్రభృతుల్ భవత్పాద సాన్నిధ్యము జేరుకొన్నారు కాదే వివేకజ్ఞులై - విచారింప నారెండు రూపాల నెద్దానినైనన్ ద్వదీయాంత రంగంబు నంజేరు భక్తుండ నేనౌటకున్ మూఢభక్తుండనా ? కాను; విజ్ఞానినా ? అంతకంటేను కానయ్య, శూలీ! ఉమారమ్య హృత్పద్మ హేళీ! త్వదీయాశ్రయుండన్, నినున్ నమ్మి కొన్నట్టి భక్తుండ తథ్యంబుసుమ్మీ ! కృపాసింధు ! గంగాపతే! ఎట్లు నన్బ్రోతువో! - ఇట్లు నిన్గూర్చి విన్నాను; దానన్ మదిన్ ధైర్యము బొందియున్నా; నదేమందువా! "ఎట్టి పాపాత్ముఁడైనన్ మదిన్ భక్తి'శంభో!' అటంచొక్కమారైనఁ దా జీవితంబందు నే నాడు ధ్యానించినన్ నిన్ను బొందంగ నిస్సంశయంబంచునో చంద్రమౌళీ! భరింపఁగలేనీ" మహాసంస్కృతీ భారమో సర్పకేయూర! నీకీ పరాకేలరా! పాపదూరా! బిరానన్ మదీయాఘముల్ వాపరా! రామభద్రాఖ్య సద్ధామ వాసా! ఉమారామ లింగాఖ్య! ఈశా! నమస్తే! నమస్తే! నమః

ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః

విశారద గ్రంథమాలా ప్రచురణములు

* ముద్రితములు *

1. చిత్రకేతూపాఖ్యానము (హరికథ) 0-50
2. జడభరత చరిత్రము (హరికథ) 0-75
3. భక్తకల్పాగము 0-50
4. వివేక కౌముది 0-25
5. శ్రీ రామలింగేశ్వరస్తుతి (దండకము) 0-05

* అముద్రితములు *

1. గిరిజా పరిణయము (హరికథ)
2. మత్స్యావతారము (హరికథ)
3. శ్రీ సత్యనారాయణ వ్రతమాహాత్మ్యము (హరికథ)
4. తిన్ననిబత్తి (పద్యకావ్యము)
5. విశ్వసౌభాగ్యము - (ఖండకావ్యము)
6. స్వతంత్రం - (జాతీయగేయము)

వలయువారు:-

బగ్గాం సన్యాసప్పన్న కవి భాగవతార్

రామభద్రపురం

P.O. బోనంగి (Via) విజయనగరం

శ్రీ సత్యవతీ ప్రెస్,
ఇన్నీసుపేట – రాజమండ్రి.